క్లుప్తంగా

దాతల తోడ్పాటు మరువలేనిది

పాన్‌గల్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు మరువలేనిదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ అన్నారు. మండలంలోని దవాజిపల్లి పాఠశాలల్లో విద్యావలంటీర్లకు తిరుపతయ్య సాగర్ రూ.50వేల చెక్కును హెచ్‌ఎం కురుమూర్తి నాయక్‌కు అందజేశారు. యువజన సంఘం నాయకులు, గ్రామ యూత్ కూడా విద్యావలంటీర్ల వేతనాలకు ఆర్థిక తోడ్పాటునందించినట్లు హెచ్‌ఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవికుమార్, వెంకటేష్ నాయుడు, రాముయాదవ్, మధుసూదన్ రెడ్డి, వెంకటయ్యయాదవ్ పాల్గొన్నారు.

దాతకు సన్మానం

చిన్నంబావి: మండలంలోని పెద్దదగడలో ఉన్నత పాఠశాల విద్యార్థుల క్రీడలకు బహుమతులు, ప్రైజ్‌మని అందించిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉడతల భాస్కర్‌యాదవ్‌ను ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఒక పేపర్‌బాయ్‌గా ఉంటూ చదువును వదిలిపెట్టకుండా ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఎదిగిన భాస్కర్ జీవితం ఎంతో మందికి ఆదర్శమన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పరీక్షకు సంబంధించిన మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు. ఆయనను గ్రామస్తులు సన్మానించారు.

‘పది’లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



వీపనగండ్ల: 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు చదువుపట్ల శ్రద్ధ చూపి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్ భానుప్రకాశ్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటి దగ్గరకు వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తల్లిదండ్రులు విద్యలో రాణించే విధంగా విద్యార్థులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్‌పీ వెంకటేష్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు కమిటీ భవనం ప్రారంభం

వీపనగండ్ల: మండల కేంద్రంలో పలువురు దాతల సహకారంతో నిర్మించిన రైతు కమిటీ భవనాన్ని ఆదివారం కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతుల వెంకట్‌రెడ్డి, మాందాపురం కృష్ణయ్య ప్రారంభించారు. రైతుల అవసరాల కోసం భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీరయ్య యాదవ్, కమిటీ కోశాధికారి ఆవుల నారాయణ, వివిధ పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ సంధ్య, రవీందర్‌రెడ్డి దంపతులు వంతు సాయంగా రూ.25,116 ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పి.విశ్వేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు తిమ్మన్నయాదవ్, శివన్నయాదవ్, అద్వాని శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, గుంత మల్లేష్, తదితరులు ఉన్నారు.

పాఠశాలలో శుద్ధజలయంత్రం

వీపనగండ్ల: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు ఆక్వాగాడ్ ఆర్‌ఓ వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన జెట్టి సురేందర్ (సబ్‌రిజిస్ట్రార్) రూ.45వేల విలువ గల ఆక్వాగాడ్ వాటర్ ప్యూరీఫైర్‌ను ఏర్పాటు చేసి ఆదివారం బంధులతో ప్రారంభించారు. సంగినేనిపల్లిలో సంగినేనిపల్లి పాఠశాలకు జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన కృష్ణమ్మ, బాలరాజులు పాఠశాలకు సౌండ్ సిస్టమ్, పల్లా నిర్మలానర్సింహారెడ్డి ప్రింటర్, జిరాక్స్ మిషన్‌లను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో బలరాం, ప్ర ధాన ఉపాధ్యాయులు భానుప్రకాశ్, ఉపాధ్యాయులు ఆనంద్‌రెడ్డి, మహేష్, శ్రీనివాసులు, మహిపాల్‌రెడ్డి, హేమలత, శంకర్, ప్రేమ్‌నాయుడు పాల్గొన్నారు.

విలువైన జర్నలిజానికి కృషి చేయాలి

వీపనగండ్ల: విలువలతో కూడిన జర్నలిస్టులుగా పనిచేసినప్పుడే వారు పనిచేస్తున్న సంఘానికి మంచి గుర్తింపు వస్తుందని టీయూడబ్ల్యూజేఐజేయూ రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఐజేయూ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మాధవరావు, విజయ్, రవికాంత్, శ్రీనివాసులు, నాయకులు ఎం కృష్ణయ్య, శశిధర్, బాలస్వామి, శివశంకర్, వీరబాబు, సత్యం పాల్గొన్నారు.



వనపర్తిలోని నందిహిల్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయచందర్



ఖిల్లాఘనపురం ఎంపీడీఓ కార్యాలయం దగ్గర..



వీపనగండ్లలో చిన్నారులకు బహుమతులు అందిస్తున్న ఎంపీడీఓ



పాన్‌గల్ తహసీల్దార్ కార్యాలయంలో..

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

- ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు
- ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జెండావిష్కరణలు

సాక్షి, నెట్‌వర్క్: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, కార్యాలయాలపై ఆదివారం ఘనంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రామాల్లో పంచాయతీ భవనాలపై ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలపై హెచ్‌ఎంలు జెండాలు ఆవిష్కరించారు. కడుకుంట్లలో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. పట్టణంలో సీపీఎం, సీపీఐ, బీజేపీ కార్యాలయాల వద్ద నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

- ఖిల్లాఘనపురం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాయలంలో తహసీల్దార్ సుగుణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సురేష్‌గౌడు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటాచారి జాతీయ జెండాలను ఎగరవేశారు.
సోలీపురంలో ఇంటర్‌నేషనల్ ఉమెన్ రైట్స్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ బాల్‌రెడ్డి పాల్గొన్నారు.
- వీపనగండ్ల మండలంలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఓ డాకేశ్వర్‌గౌడ్, వివిధ కార్యాలయాల వద్ద అధికారులు, నాయకులు త్రివర్ణపతాకం ఎగురవేశారు.
- పాన్‌గల్ మండలంలో తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఏఎస్‌ఐ రాందాస్, ఎంపీడీఓ గోవింద్‌రావు, డా.చంద్రశేఖర్, విండో వైస్ చైర్మన్ కుర్వబాలయ్య, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హైమావతి, ఎంఈఓ శ్రీనివాసులు, తదితర కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగురవేశారు.
- చిన్నంబావి మండలంలో తహసీల్దార్ ఇక్బాల్, ఎస్‌ఐ జగన్‌మోహన్, సింగిల్ విండో చైర్మన్ బగ్గారినరసింహ్మారెడ్డి, ఎంపీడీఓ రమజారావు, ఇతర కార్యాలయాల వద్ద నాయకులు జెండాలు ఆవిష్కరించారు.
- మదనాపురం మండలంలో తహసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీఓ ప్రసన్నకుమారి జాతీయ జెండాలు ఆవిష్కరించారు.
- ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్, తహసీల్దార్ తిలక్‌కుమార్‌రెడ్డి, రేవల్లి, ఏదుల మండలాల్లో అధికారులు జెండాను ఆవిష్కరించారు. తల్పునూరు జెడ్పీ హెచ్‌ఎస్‌లో పూర్వ విద్యార్థి ఇంద్రారెడ్డి రూ.4లక్షలు వితరణ చేశారు.
- అమరచింత మండలంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నురుల్ నదీం, ఎస్‌ఐ సురేష్, ఏఓ అరవింద్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.
- ఆత్మకూర్ మండలంలో న్యాయమూర్తి వైజానకి, తహసీల్దార్ చాంద్‌పాష, సీఐ శివకుమార్, ఎస్‌ఐ నరేందర్, ఎంపీడీఓ శ్రీరాంరెడ్డి, కమిషనర్ శశిధర్, విండో సీఈఓ నరేష్‌లు కార్యాలయాల వద్ద జెండాలు ఎగురవేశారు.
- కొత్తకోట, పెద్దమందడి మండల కేంద్రాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కొత్తకోటలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేశారు. మున్సిపాల్ చైర్‌పర్సన్ పి.సుఖేశి, కమిషనర్ పవన్‌కుమార్, ప్రత్యేక అధికారి జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ యం.వెంకటేశ్వర్లు, సీనియర్ పాత్రికేయులు రాములు, సింగిల్ విండో చైర్మన్లు వంశీధర్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, ఎస్‌ఐలు ఆనంద్, యుగంధర్‌రెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు.



మదనాపురం : దుప్పల్లి కురుమూర్తి లిఫ్ట్ కార్యాలయం వద్ద



గోపాల్‌పేట తహసీల్దార్ కార్యాలయంపై..



అమరచింత మున్సిపల్ కార్యాలయం వద్ద..



ఆత్మకూర్‌లోని కోర్టు వద్ద..



ఆత్మకూర్ మున్సిపాలిటీ వద్ద పతాకావిష్కరణలో కమిషనర్



కడుకుంట్లలో జాతీయ నాయకుల వేషధారణతో చిన్నారులు



ఆత్మకూర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో..



పాన్‌గల్ : దావాజిపల్లిలో దేశనాయకుల వేషధారణలో..



ఖిల్లాఘనపురం మండలం అప్పారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో..



కొత్తకోట తహసీల్దార్ కార్యాలయం దగ్గర..



వెల్టూర్ జ్యోతిరావు పూలే (బాలికల) గురుకుల పాఠశాలలో..

వారు జైలుకెళ్లడం పక్కా

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సల్కెలాపురంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఖిల్లాఘనపురం: రాష్ట్రంలో ట్విట్టర్ ఫిట్టర్‌కు కాలం చెల్లిందని, ఆయన జైలుకెళ్లడం పక్కా అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఖిల్లాఘనపురం మండలంలోని సల్కెలాపురంలో ప్రభుత్వం అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల ప్రొసీడింగ్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్ నాయకులు ట్విట్టర్‌లో ఒక్క గ్రామానికి మాత్రమే పథకాలు ఇస్తున్నారని పోస్టు చేస్తున్నారని, అలాంటి వారు జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఎక్కడ చేయి చాచకుండా అవినీతి లేని పాలన అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

రోడ్ల మరమ్మతుకు నిధులు మంజూరు..

వనపర్తి నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన రోడ్లను మరమ్మతుకు ప్రభుత్వం ఎంఆర్‌ఆర్ గ్రాంట్ నిధులు రూ.25 కోట్లు, సీఆర్‌ఆర్ గ్రాంటు నిధులు రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మండల సింగిల్ విండో చైర్మన్ మురళీధర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, మండల అధ్యక్షులు విజయ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ వెంకటాచారి, తహసీల్దార్ సుగుణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు




సంపత్‌రావుపల్లిలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న జేసీ వెంకటేశ్వర్లు

వీపనగండ్ల: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతాయని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని సంపత్‌రావుపల్లిలో లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని, ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారన్నారు. కొత్త రేషన్‌కార్డుల కోసం 43 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 121, రైతు భరోసా కోసం 604, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కోసం 24 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ శ్రీనివాసారావు, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, ఏపీఓ శేఖర్‌గౌడ్, నాయకులు రావుల నారాయణరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, బుచ్చన్న పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ



మాధవరావుపల్లిలో సంక్షేమ పథకాల ప్రొసీడింగ్స్ అందజేస్తున్న డీఆర్‌డీఓ



దేవరపల్లిలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న అధికారులు

సాక్షి, నెట్‌వర్క్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాల్గు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని డీఆర్‌డీఓ, ప్రత్యేకాధికారి ఉమాదేవి అన్నారు. పాన్‌గల్ మండలంలోని మాధవరావుపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు 50, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3, రేషన్ కార్డులు 48, రైతు భరోసా 515 ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు.

- ఉమ్మడి గోపాల్‌పేట మండలంలోని చెన్నూరు, ఏదుల మండలంలోని చీర్కపల్లి, రేవల్లి మండలంలోని తల్పునూరులో ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రొసీడింగ్ కాపీలు అందించారు.
- ఆత్మకూర్ మండలం దేవరపల్లిలో ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్‌పాష, సీఐ శివకుమార్, ఎంపీడీఓ శ్రీరాంరెడ్డి, ఏఓ వినయ్ కుమార్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లకు 157, రేషన్‌కార్డులకు 63, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 14, రైతు భరోసా 448 మంది లబ్ధిదారులకు పత్రాలు అందించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి



కొత్తకోట రూరల్/మదనాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకేసారి అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను అర్హులందరికి అందుతాయని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. కొత్తకోట మండలంలోని రామనంతాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భ రోసా, రైతు భరోసా పథకాలను గ్రామ సభలో ప్రా రంభించారు. ప్రారంభానికి ముందు గ్రామ ప్రజలందరికీ సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వీడియో ద్వారా వినిపించారు. అనంతరం పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ చెన్నమ్మ, ఎంపీఓ సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, సీడీసీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే జీ మధుసూదన్‌రెడ్డి వెల్లడించారు. దంతనూరులో సంక్షేమ పథకాల అమలు కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ చెర్మన్ పల్లెపాగ ప్రశాంత్, తహసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీఓ ప్రసన్నకుమారి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగన్న, అధికారులు పాల్గొన్నారు.

వార్డులకు అధికారుల నియామకం

ఆత్మకూర్: ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులకు సంబంధించి అధికారులను నియమించామని, పట్టణవాసులు సేవలు సద్వినియోగం చేసుకోవాలని పుర కమిషనర్ చికినే శశిధర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒకటవ వార్డుకు ఝాన్సీరెడ్డి 93981 55686, రెండో వార్డుకు అనూష 91002 77846, మూడో వార్డుకు మోహన్ 81799 16966, నాల్గవ వార్డుకు ముబష్షీర్ 88865 00522, ఐదో వార్డుకు గాడి అశోక్ 95531 05050, ఆరో వార్డుకు మోహన్‌సాగర్ 91606 10183, ఏడో వార్డుకు దయానంద్ 80085 70929, ఎనిమిదవ వార్డుకు శివకుమార్ 83419 46151, తొమ్మిదవ వార్డుకు మధుబాబు 98668 15212, పదో వార్డుకు ఆశన్న 91547 40919లను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఆయా వార్డుల్లో సమస్యలుంటే నేరుగా వార్డు అధికారులను సంప్రదించాలని కమిషనర్ తెలిపారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



చింతరెడ్డిపల్లెలో ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత: అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలను అందించడమే ప్ర భుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నా రు. మండలంలోని చింతరెడ్డిపల్లెలో ప్ర భుత్వం ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన అర్హులకు ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను పక్కగా అమలు పరుస్తున్న గణత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు 12, ఆత్మీయ భరోసా 22, రేషన్ కార్డులు 13, రైతు భరోసా 13 మందికి మంజూరైనట్లు తెలిపారు.

మఠం భూములపై పీఠాధిపతితో చర్చిస్తాం..

గ్రామంలో మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠానికి సంబంధించి 259 పైచీలుకు వ్యవసాయ భూములున్నాయని, మఠం భూములు రైతులకు దక్కేలా మఠ పీఠాధిపతితో చర్చిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డీపీఓ సురేష్ కుమార్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్, ఆయూబ్‌ఖాన్, పలువురు పాల్గొన్నారు.

‘పది’లో విద్యార్థుల సత్తా చాటాలి

విద్యార్థులు శ్రద్ధతో 20 ఏళ్ల చదువుపై దృష్టి సారిస్తే రాబోయే 60 ఏళ్ల వరకు సుఖంగా జీవితం గడపవచ్చని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పదో తరగతి విద్యార్థుల పరీక్షల్లో సత్తా చాటాలని, తన సొంత నిధులతో ముద్రించిన స్టడీ మెటీరి యల్‌ను డీఎంఆర్‌ఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పంపిణీ చేశారు. విద్యార్థుల భ విష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని విజ్ఞానులను సంప్రదించి స్టడీ మెటీరియల్‌ను తయారు చేయించిన ట్లు పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శివాంత్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్, ఎంఈఓ భాస్కర్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు అరుణ్ కుమార్, హెచ్‌ఎంలు ఉన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి

- చైర్ పర్సన్ గాయత్రి
- ముగిసిన పురపాలకవర్గం సభ్యుల పదవీకాలం



ఆత్మకూర్ పురపాలక మండలి సభ్యులను సత్కరిస్తున్న కమిషనర్ శశిధర్

ఆత్మకూర్: ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలు, అధికారులు, కౌన్సిలర్ల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మకూర్ మున్సిపాలిటీకి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చామని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం పురపాలక మండలి సభ్యుల చివరిరోజు సందర్భంగా ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని కమిషనర్ శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ ప్రజల చిరకాలవాంఛ అయిన రోడ్డు విస్తరణను విజయవంతంగా చేపట్టామని, ఎన్నో అవమానాలు, సమస్యలు ఎదుర్కొన్నామన్నారు. ఈ సందర్భంగా రూ.13 కోట్లతో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. రూ.17 కోట్లతో 2.0 తాగునీటి పథకం పనులు చేస్తున్నామన్నారు. పాలక మండలి సభ్యులను మాజీ ఎంపీపీలు శ్రీధర్‌గౌడ్, బంగారు శ్రీను, విరేశలింగం, మాజీ వైస్‌ఎంపీపీ కోటేష్‌లు పూలమాలలు షాలువాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు చెన్నయ్య, అశ్విన్‌కుమార్, మహేశ్వరి, పోషన్న, యాదమ్మ, నాగలక్ష్మీరెడ్డి, మండ్ల రామకృష్ణ, తబస్సూంమోసీన్, కోఆప్షన్ సభ్యులు రియాజ్‌ఆలీ, కిషన్‌చంద్, షాహీన్‌బేగం, జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.